Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280


# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 87 హైదరాబాద్ సోమవారం 20 - 11 - 2023 పేజీలు : 05 వెల : 04




## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే
# బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి




### బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి - సీఎం కేసీఆర్
### ప్రజాస్వామ్యంలో కావాల్సింది ఫ్యాక్షనిస్టులు, దాదాగిరి, గుండాగిరి కాదు

తెలంగాణవీణ, హైదరాబాద్ ; ప్రజాస్వామ్యంలో కావాల్సింది ఫ్యాక్షనిస్టులు, దాదాగిరి, గుండాగిరి కాదని, ఒకరినొకరు చంపుకునే సంస్కృతి కాదని సీఎం కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అలంపూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. జోగులాంబ అమ్మవారి దేవస్థానం అద్భుతమైన శక్తి పీఠాలలో ఐదో స్థానంలో ఉన్నదని, అక్కడి నుంచే అమ్మవారికి దండం పెట్టి.. అలంపూర్ ప్రజలకు జరుగుతున్న అన్యాయం మీద 2002లో అలంపూర్ నుంచి గద్వాల దాకా పాదయాత్ర చేశానని చెప్పారు. ప్రజలకున్న ఆయుధం ఓటు కాబట్టి దాన్ని జాగ్రత్తగా వాడుకుంటే మంచి జరిగే అవకాశం ఉంటదని సూచించారు.'సమైక్య రాష్ట్రంలో తెలంగాణలో జరిగిన దోపిడీ మీకు తెలుసు. రైతాంగం ఏవిధంగా నష్టపోయిందో, పాత మహబూబ్‌నగర్ జిల్లా ఎటువంటి దురవస్థలకు గురైందో మీరందరూ చూశారు. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ఉన్న స్థలాన్ని నడిగడ్డ అని పిలుస్తం. ఉద్యమ సందర్భంలో నేను నడిగడ్డ ప్రాంతానికి వచ్చిన. ఇక్కడ సభ పెట్టి ప్రజల దుస్థితి చూసినం. మేం కూడా కళ్లకు నీళ్లు తీసుకున్నం. ఇంత అన్యాయం ఎవరి మీద జరిగినా ఊరుకోరు అని చాలా బాధపడ్డం. ఇక్కడి బాధలు చాలా భయంకరం. ముంబైకి వలసలు. యావత్ భారతదేశం ఎక్కడ చూసినా వలసొచ్చిన పాలమూరు బిడ్డలే. చాలా ఘోరమైన పరిస్థితులు మనం చూసినం' అని సీఎం గుర్తుచేశారు. 'మీ అందరినీ నేను కోరేది ఏందంటే.. తొమ్మిదేండ్ల కింద తెలంగాణ ఎట్లుండే ఇప్పుడెట్లుందో గమనించాలె. పరిస్థితులల్ల ఎంత మార్పు వచ్చిందో చూడాలె. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతాన్ని ఆంధ్రాలో కలుపడంవల్ల 58 ఏళ్లు మనం గోసపడ్డం. ఎవ్వరూ మన బాధను తీర్చలే. ఇక్కడున్న కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులకు పట్టించుకోకుండా పెండింగ్ ప్రాజెక్టులు అని పేరు పెట్టిండ్రు. చేతులు ముడుచుకున్నరు గానీ ఎవ్వడేం చేయలే' అని సీఎం విమర్శించారు

**ఫథకాలు కొనసాగాలంటే.. బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి**

రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని సీఎం కేసీఆర్ అన్నారు. జోగులాంబ

మిగతా 2లో..



సినిమా పేజీలో..



# వరల్డ్ కప్ విజేత ఆసీస్

## కాంగ్రెస్ కార్యకర్తలు సోనియా మాల వేసుకోవాలి

### రేవంత్ రెడ్డి




తెలంగాణ వీణ , తెలంగాణ పాలిటిక్స్ : తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 90 లక్షల ఓట్లు తెచ్చుకుంటే 90 సీట్లు గెలుస్తామని అన్నారు. పీసీసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో కాంగ్రెస్ మండల, బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. రాబోయే వంద రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. సీడబ్ల్యూసీ సమావేశాలతో దేశ రాజకీయాల్లో మలుపు తిప్పే వేదికగా హైదరాబాద్ నిలవబోతోందని రేవంత్ అన్నారు. తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమని వెల్లడించారు. దీంతో పీసీసీ అధ్యక్షుడిగా తన జన్మ ధన్యం అయిందన్నారు. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, రజాకర్లు కూడా ఇంత దోపిడీ, విధ్వంసానికి పాల్పడలేదని రేవంత్ మండిపడ్డారు. వక్ఫ్ భూమిలో నాంపల్లి విజయ నగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారని, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేవుడి భూమి అనే సాకుతో అనుమతి నిరాకరించినా.. ఆ దేవుడే దారి చూపారన్నారు. అక్కడి రైతులు స్వచ్ఛందంగా సభ కోసం వంద ఎకరాలు ఇచ్చారన్నారు. ధర్మమే కాంగ్రెస్‌ను గెలిపిస్తుంది... వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే క్షేత్ర స్థాయిలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ నియామకం జరగాలని సూచించారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించేది బూత్ లెవెల్ ఏజెంటేనని, కాంగ్రెస్ జెండాను మోసే నిఖార్సైన కార్యకర్తలను బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకుందామని చెప్పారు. ఇక ఈనెల 17న సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించబోయే విజయభేరి బహిరంగ సభ ఏర్పాట్లను రేవంత్ పరిశీలించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియా సభావేదికపై అయిదు హామీలను ఆవిష్కరిస్తారని చెప్పారు. లక్షల మందితో నిర్వహించే సభకు ప్రతి కార్యకర్త సొంత ఖర్చులతో 10 మంది చొప్పున రైతులను తీసుకురావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు

## గంగులను చిత్తుగా ఓడిస్తా

**బండి సంజయ్తెలంగాణ వీణ**



తెలంగాణ వీణ తెలంగాణ పాలిటిక్స్ : తనపై విమర్శలు గుప్పించిన మంత్రి గంగుల కమలాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సవాల్ విసిరారు. తన ఆస్తులకు సంబంధించిన పత్రాలతో మంత్రి గంగుల వస్తే, తన పేరిట ఉన్న ఆస్తులన్నింటినీ తాను కరీంనగర్ ప్రజలకు పంచుతానన్నారు. మరి తనలాగే నేను పత్రాలు తీసుకువస్తే తన ఆస్తులను ప్రజలకు పంచే ధైర్యం ఉందా? అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉండి ఇప్పటి వరకు నియోజకవర్గంలో రేషన్ కార్డులు ఇవ్వని వ్యక్తి... మళ్లీ గెలిపిస్తే రేషన్ కార్డులు ఇస్తానని చెప్పడం హాస ్యస ్పద ంగా ఉందన్నారు. తాను ప్రజల తరఫున పోరాటం చేశానని, అందుకే తనపై 74 కేసులు ఉన్నాయన్నారు. కుటుంబాన్ని పక్కన పెట్టి మరీ ప్రజల కోసం కొట్లాడుతున్నానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గంగులను చిత్తుగా ఓడిస్తానన్నారు.

## బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే

### అమిత్ షా



తెలంగాణ వీణ , తెలంగాణ : తెలంగాణలోని కేసీఆర్ సర్కార్ బీసీలను మోసం చేసిందన్నారు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు బీసీ ద్రోహులను ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ బీసీలేక్ అత్యధిక టికెట్లు ఇచ్చిందన్న అమిత్ షా.. అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే సీఎం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బీసీని ప్రధానమంత్రి చేసిన ఘనత కూడా బీజేపీదేనని కొనియాడారు. బీజేపీకి అవకాశమిస్తే 5 ఏళ్లలో రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ప్రజలకు తెలిపారు అమిత్ షా. ఈ మేరకు గద్వాలలో జరిగిన విజయ సంకల్ప సభలో కీలక వ్యాఖ్యలు చేశారాయన. ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. 'బీజేపీకి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి సాధ్యం. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నమైంది. అబద్దాలు చెప్పడంలో కేసీఆర్ రికార్డు సృష్టించారు. దళిత సీఎంను చేస్తానని చెప్పి మోసం చేశారు. మేము అధికారం చేపడితే బీసీని సీఎం చేస్తాం' అని గద్వాల సభలో షా ప్రకటించారు.ఉద్యోగాల పేరిట సీఎం కేసీఆర్

మిగతా 2లో..



# పీర్జాదీగూడలో రగడ

- బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొట్లాట
- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేయర్ సమక్షంలోనే వాగ్వివాదం
- ఆ ఇంట్లో డబ్బులు దాచారన్న కాంగ్రెస్
- కాంగ్రెస్ గోబ్యాక్ అంటూ నినాదాలు
- పీర్జాదీగూడలో ఉద్రికత్త
- ఆందోళనకారుల్ని చెదరగొట్టిన పోలీసులు

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి ; మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పీర్జాదిగూడలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య నెలకొన్న కొట్లాటతో ఉద్రికత్త నెలకొంది. ఎన్నికల ప్రచారంలో బాగంగా నెలకొన్న పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీశాయి. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళకారుల్ని శాంతింపజేశారు. ఆదివారం సాయంత్రం పీర్జాదిగూడలోని ఒకటవ వార్డు లోని ఏవీ ఇన్ఫ్రా లో ఈ సంఘటన చోటుచేసుకుంది. పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ప్రతినిధ్యం వహిస్తున్న ఒకటవ వార్డులోని ఓ ఇంట్లో

మిగతా 2లో..



# పీర్జాదీగూడలో రగడ

మొదటిపేజీ తరువాయి..

అపరిచిత వ్యక్తులు ఉంటూ బ్యాగులను తీసుకుని ఇక్కడి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నారనీ కాంగ్రెస్ నాయకులకు తెలిసింది. ఈ విషయమై నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు ఇక్కడి ఇంటికి చేరుకున్నారు. విషయం ముందుగానే పసిగట్టిన సదరు వ్యక్తులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. ఇంటీ తాళాలు తీసి ఇంట్లో సోదాలు చేయాలని కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు పట్టుబట్టి ఆందోళనకు దిగారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే కార్యకర్తల మధ్య తొపులాటల నుంచి కొట్లాటకు దారితీసింది. మహిళ కార్యకర్తలపై అసభ్యంగా ప్రవర్తించారంటూ దాడులకు పాల్పడ్డారు. అయితే కాలనీ గ్రేటేడ్ కమ్యూనిటీకి సంబంధించిందనీ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లిపోవాలంటూ బీఆర్ఎస్ పట్టుబట్టింది. దీంతో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య కొట్లాట జరిగింది. కాంగ్రెస్ మహిళా నాయకురాలి చీర లాగారంటూ కాంగ్రెస్ పార్టీ, వెళ్లిపోవాలంటూ బీఆర్ఎస్ నాయకులు చలరేగిపోయారు. పోలీసులు ఆందోళకారుల్ని శాంతింపజేయటంతో పరిస్థితి సద్దుమణిగింది.

## మంద కృష్ణ మాదిగకు రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఢిల్లీ వెళ్దాం... ఆర్డినెన్స్ తేవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతామని, దానికి మద్దతిస్తామని నేను హామీ ఇస్తున్నానని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ... అఖిలపక్షాన్ని తీసుకొని ఢిల్లీకి వెళ్దామని, ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రధాని మోదీని కోరుదామన్నారు. కేంద్రం అనుకుంటే 48 గంటల్లో ఆర్డినెన్స్ ఇవ్వవచ్చునని చెప్పారు. అబద్ధపు హామీలను నమ్మకుండా మంద కృష్ణ మాదిగ కార్యాచరణను ప్రకటిస్తే మద్దతిచ్చేందుకు మేం సిద్ధమన్నారు. తెలంగాణ ప్రస్థానాన్ని మూడు భాగాలుగా చూడాల్సి ఉంటుందన్నారు. నిజాం నిరంకుశ పాలన... సమైక్య పాలకుల ఆధిపత్యం.. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన విధ్వంసం.. ఇలా మూడు భాగాలుగా చూడాలన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఎవరు సీఎంగా ఉన్నా... ప్రజాదర్బార్‌ను నిర్వహించారని, ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. ఆ ఆదర్శాన్ని తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. కేసీఆర్‌కు ఫెడరల్ స్పూర్తి తెలియదని, ఇది రాచరికం అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకోలేమని, రాష్ట్రాల ఆదాయం ఆధారంగా ప్రాధాన్యతలు ఉంటాయన్నారు. రూ.2వేల పెన్షన్ గురించి కేసీఆర్ మాట్లాడుతున్నారని, కానీ కర్ణాటకలో పెన్షన్‌తో పాటు మహిళలకు అదనంగా నగదు బదలీ అవుతోందన్నారు. 60 నెలల పాలనలో కేసీఆర్ పేదలకు ఒక లక్షా 80 వేల రూపాయలు బాకీ పడ్డారన్నారు. ఇక 110 సీట్లలో డిపాజిట్లు రాని బీజేపీ బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం ఓబీసీలను అవమానించడమే అన్నారు. బలహీన వర్గాలు కేసీఆర్‌ను ఓడించాలన్న కసితో ఉన్నారన్నారు. ఆ ఓట్లను చీల్చి కేసీఆర్‌కు సహకరించడమే బీజేపీ వ్యూహమన్నారు. ఏబీసీడీ వర్గీకరణపై గతంలో వెంకయ్యనాయుడు సభ నిర్వహించి 100 రోజుల్లో చేస్తామని చెప్పారని, ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మరోసారి అదే అంశంపై మాట్లాడుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడితే మద్దతు ఇస్తామని కాంగ్రెస్ చెబుతున్నప్పటికీ... బీజేపీ ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదన్నారు. దళితుల ఓట్లు కాంగ్రెస్‌కు రాకుండా చీల్చేందుకే ప్రధాని మోదీ కమిటీ అన్నారని, ఆ పేరుతో కాలయాపన చేస్తారన్నారు.

## బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే

మొదటిపేజీ తరువాయి..

యువతను మోసం చేశారని అమిత్ షా ఆరోపించారు. 'టీఎస్‌పీఎస్సీ నుంచి 7 నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి, ప్రశ్నపత్రాలను లీక్ చేశారు. అలాంటి ఘటనల వల్ల ప్రవల్లిక, అహ్మద్ వంటి యువత ఆత్మహత్య చేసుకున్నారు. అవి ప్రభుత్వం చేసిన హత్యలే అని అన్నారు. బీజేపీకి అవకాశమిస్తే 5 ఏళ్లలో రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా కల్పిస్తామని ప్రజలకు తెలిపారు అమిత్ షా. రాష్ట్రంలో బీజేపీకి అధికారాన్ని కట్టబెడితే జోగులాంబ మహా శక్తి పీఠాన్ని ప్రముఖ తీర్థస్థలంగా అభివృద్ధి చేసేందుకు రూ.80 కోట్లు కేటాయిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నమైందన్నారు. బూటకపు హామీలు ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రపంచ రికార్డు సృష్టించిందంటూ అమిత్ షా ధ్వజమెత్తారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం అంతా హస్తమయం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ బెల్లంపల్లి పట్టణంలో గానీ, గ్రామాల్లో గానీ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.... ఈరోజు బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 5,6 మరియు 7 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు..... ప్రచారానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చారు మరియు పది సంవత్సరాల BRS ప్రభుత్వం పరిపాలన పై మహిళలు నిరసన వ్యక్తం చేశారు.... ఈ సందర్భంగా గడ్డం వినోద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించి తద్వారా నన్ను ఇంతగా ఆదరిస్తున్న బెల్లంపల్లి ప్రజలకు ధన్యవాదాలు అంటూ పది సంవత్సరాలలో ఇక్కడ అభివృద్ధి జరిగింది ఏమీ లేదు అని నేను గెలిచిన తర్వాత బెల్లంపల్లికి గోదావరి వారి నీరు, బస్ డిపో, మెడికల్ కాలేజ్ తీసుకొస్తానని ఇంకా ఏం సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని వాగ్దానం చేశారు..... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కారుకూరి రాంచందర్, నాతరి స్వామి,చిలుముల శంకర్,ముత్తమల్ల కావ్య జ్యోతి , సీపీఐ నాయకులు రెగుంట చెంద్రశేకర్,చిప్ప నర్సయ్య పాల్గొన్నారు.

### ఘనంగా మహంకాళి నల్ల పోచమ్మ రేణుక ఎల్లమ్మ

## దేవాలయ ప్రతిష్ట మహోత్సవం

తెలంగాణవీణ, కాప్రా ; కాప్రా డివిజన్ కమల నెహ్రు నగర్ కందిగూడా లోని అతి పురాతన ఆలయంలో శ్రీ మహాంకాళి నల్ల పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఆదివారం కార్తీక మాసం శ్రవణా నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 35 అడుగుల రాతి ధ్వజస్తంభమ్, బొడ్డు రాయి ఏర్పాట్లు చేశారు ఈ ప్రత్యేక కార్యక్రమాలలో బ్రహ్మజ్ఞాన యోగా నిర్వాహన కేంద్ర నిర్వాహకులు సూర్యనారాయణమూర్తి పూజ గురుదేవ హనుమాన్ దీక్షితులు శ్రీనివాస స్వామి పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపనల అనంతరం పూర్ణాహుతి గ్రామదేవతల తమిళ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆగమన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పుణ్య దంపతులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ ఎస్ ప్రభుత్వం రావాలి

మొదటిపేజీ తరువాయి..

గద్వాల అలంపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పాలనతో రూ.200 మొఖాన కొట్టి ఇదే పెన్షన్ అని చెప్పారు. కానీ, ఈ రోజు రూ.2వేలు ఇస్తున్నాం. రేపు మళ్లీ గెలిస్తే పెన్షన్ రూ.5వేలు చేస్తమన్నారు. రైతుబంధు, 24గంల కరెంటు వేస్ట్ అంటున్నరు ఇవాళ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నరు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏమంటున్నడంటే ప్రజలు కట్టే పన్నులన్నీ కేసీఆర్ రైతుబంధు ఇచ్చి వేస్ట్ చేస్తున్నడని మాట్లాడుతున్నడు. రైతుబంధు వేస్టా..? రైతుబంధు ఉండాలా..? రైతుబంధు కావాలంటే అలంపూర్‌లో విజయుడు గెలవాలి. ఆయనను గెలిపిస్తే రూ.10వేలుగా ఉన్న రైతుబంధును సంవత్సరానికి రేపు రూ.16వేలు చేస్తాం. పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నడు. కరెంటు కూడా వేస్టుగా ఇస్తున్నడు 24 గంటలు. అవసరం లేదు. మూడు గంటలు సరిపోతది అంటున్నడు. మూడు గంటల కరెంటు సరిపోతుందా..? 24 గంటల కరెంటు ఉండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. ఇక్కడ విజయుడు గెలిస్తేనే పైన బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తుంది. మళ్లీ కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తది. మళ్లీ ఎవరి చేతులో ఏం ఉండదు. తర్వాత మళ్లీ మొదటికే వస్తుంది' అంటూ హెచ్చరించారు.అందరినీ ఆదుకుంటున్నాం. ఇదే జిల్లాలో పుట్టిన పీసీసీ అధ్యక్షుడు చెబుతున్నడు. మూడు గంటలకు పొలాలు ఎలా పారుతుందంటే.. రైతులు 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలంటున్నడు. మరి రైతులదగ్గర 10 హెచ్‌పీ మోటర్ ఉంటదా? మరి మోటర్ పెట్టుకోవాలంటే డబ్బులు ఎవరు ఇవ్వాలి. ఎక్కడి నుంచి వస్తయ్ ? ఎన్నివేల కోట్లు కావాలి. పదేళ్ల నుంచి మేం కష్టం చేసి పేదసాదలను ఆదుకుంటున్నాం. దళితబిడ్డల కోసం దళితబంధు కార్యక్రమం తీసుకువచ్చాం. దానివల్ల మంచి లాభాలు జరుగుతున్నాయ్ , అందరినీ ఆదుకుంటున్నాం, కంటి వెలుగు కార్యక్రమం పెట్టి ప్రతీ ఊరిలో కంటి పరీక్షలు చేయించి 80లక్షల మందికి అద్దాలు ఇచ్చాం. ఆడబిడ్డలకు ప్రసవిస్తే అమ్మ ఒడి వాహనాలు పెట్టాం, వారిని తీసుకెళ్లి ప్రసవం చేయించి ఇంటి వద్దనే దిగబెడుతున్నం.ఇలా ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నయ్ ఇలాంటి సదుపాయాలు కొనసాగాలంటే ఖచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

### రాహుల్ గాంధీ కొల్లాపూర్‌కు ఎందుకు వచ్చాడు? : కేసీఆర్

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఆ తర్వాత మాట తప్పిందని, పైగా 2004లో పార్టీని చీల్చే ప్రయత్నం చేసిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం అన్నారు. ఐదారు దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఒకనాడు ఉన్న తెలంగాణను ఊడగొట్టింది... ఆ తర్వాత తెలంగాణ ఇస్తానని మాట తప్పింది... కాంగ్రెస్ పార్టీ అన్నారు. మహబూబ్ నగర్‌లో ఒకప్పుడు గంజి కేంద్రాలు నడిచేవన్నారు. ఇప్పుడు వచ్చిన మార్పును అందరు చూడాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలించిన యాభై ఏళ్లు తెలంగాణ ప్రాంతాన్ని పట్టించుకోకుండా వదిలేసిందని, పైగా వెనుకబడిన ప్రాంతమని, గరీబు ప్రాంతమని పేర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వెనుకబడిన ప్రాంతం అన్న తెలంగాణ ఇప్పుడు సస్యశ్యామలం అయిందన్నారు. ధాన్యం దిగుబడి భారీగా పెరిగిందన్నారు. ఇందిరమ్మ కాలంలో కాంగ్రెస్ మన తెలంగాణకు వెనుకబడిన ప్రాంతమని పేరు పెట్టిందన్నారు. ఇక్కడ నీళ్లు లేవని... వడ్లు పండవని సమైక్య రాష్ట్రంలో మాట్లాడారని, కానీ ఇప్పుడు దేశంలోనే అత్యధిక వరి దిగుబడి రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఇప్పుడు రోడ్లపై ఎక్కడ చూసినా వరితో నిండి ఉంటున్నాయన్నారు. అందుకే ఆరు దశాబ్దాలు ఎంతగా మోసపోయామో అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలో పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికీ కొల్లాపూర్‌కు కనీసం మంచినీళ్లు ఇవ్వలేదన్నారు. తెలంగాణను సర్వనాశనం చేసిందే కాంగ్రెస్సే అన్నారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ నాయకులు సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ కంటే ముందు ఉన్న ముఖ్యమంత్రులు నీళ్లు ఇవ్వలేదు... రూ.2వేల పెన్షన్ ఇవ్వలేదన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అన్నారు. మొన్న ఇందిరమ్మ వారసుడు రాహుల్ గాంధీ ఇదే కొల్లాపూర్‌కు వచ్చాడని, ఎందుకు వచ్చాడో ఆలోచించాలన్నారు. తెలంగాణను ఆగం పట్టించి... ముళ్లకిరీటం పెట్టేందుకు వచ్చాడా? గడ్డికోయడానికి వచ్చాడా? అని ఎద్దేవా చేశారు.

# పీర్జాదీగూడలో రగడ

మొదటిపేజీ తరువాయి..

కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. సీడబ్ల్యూసీ సమావేశాలతో దేశ రాజకీయాల్లో మలుపు తిప్పే వేదికగా హైదరాబాద్ నిలవబోతోందని రేవంత్ అన్నారు. తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమని వెల్లడించారు. దీంతో పీసీసీ అధ్యక్షుడిగా తన జన్మ ధన్యం అయిందన్నారు. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, రజాకర్లు కూడా ఇంత దోపిడీ, విధ్వంసానికి పాల్పడలేదని రేవంత్ మండిపడ్డారు. వక్ఫ్ భూమిలో నాంపల్లి విజయ నగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారని, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేవుడి భూమి అనే సాకుతో అనుమతి నిరాకరించినా.. ఆ దేవుడే దారి చూపారన్నారు. అక్కడి రైతులు స్వచ్ఛందంగా సభ కోసం వంద ఎకరాలు ఇచ్చారన్నారు. ధర్మమే కాంగ్రెస్‌ను గెలిపిస్తుంది... వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే క్షేత్ర స్థాయిలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ నియామకం జరగాలని సూచించారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించేది బూత్ లెవెల్ ఏజెంటేనని, కాంగ్రెస్ జెండాను మోసే నిఖార్సైన కార్యకర్తలను బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకుందామని చెప్పారు. ఇక ఈనెల 17న సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించబోయే విజయభేరి బహిరంగ సభ ఏర్పాట్లను రేవంత్ పరిశీలించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియా సభా వేదికపై అయిదు హామీలను ఆవిష్కరిస్తారని చెప్పారు. లక్షల మందితో నిర్వహించే సభకు ప్రతి కార్యకర్త సొంత ఖర్చులతో 10 మంది చొప్పున రైతులను తీసుకురావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీలో బగ్గుమన్న విభేదాలు

**కులం పేరుతో దూషించాడని పీఎస్ లో ఫిర్యాదు**
**వేడెక్కుతున్న రాజకీయం**
**పార్టీ వీడుతున్న నేతలు**

తెలంగాణవీణ, ఉప్పల్ ; ఉప్పల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బగ్గుమంటున్నాయి. ఇప్పటికే పార్టీ టికేట్ ఆశించిన పలువురు నేతలు పార్టికి రాజీనామాలు చేసి, ఇతర పార్టీలకు జంప్ అయ్యారు. ఉన్న కొంత మంది నేతలైన పార్టీలో ఇమిడేలా కనిపిండం లేదు. తాజాగా కాప్రా డివిజన్ కు చెందిన పత్తికుమార్ తనను కులం పేరుతో దూషించారని కుషాయిగూడ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. బూతు కమిటీ సమావేశాల్లో నాయకుల మధ్య నెలకొన్న వర్గపోరు ఒక్కసారిగా బగ్గుమంది. దుషించుకుని చివరకు పోలీస్ స్టేషన్ వరకు చేరింది. దీంతో పార్టీలో ఉన్న విబేదాలు బహిర్గతమైయ్యాయి. అందరినీ కలుపుకుని పార్టీ అభ్యర్థి విజయానికి దొహదపడాల్సిన నేతల మధ్య సయోధ్య కుదరడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కాప్రా సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ అభ్యర్థికి పెద్దగా పరిచయం లేని వ్యక్తి కావటం, ఉప్పల్ సర్కిల్ కు పరిమితమైన వ్యక్తి కాప్రా సర్కిల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో ఇక్కడి ప్రజలకు కొత్తగా కనిపిస్తోందనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. దీనిక తొడు స్థానిక నాయకులు కనిపించకపోవటం, ఉన్న నాయకులు ఇతర పార్టీల్లోకి వెళ్లడంతో పరిస్థితి అగమ్యగొచరంగా మారింది. పార్టీ అంతర్గత కుమ్ములాటలు బగ్గుమనడంతో పార్టీ కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. కాగా పత్తికుమార్ ను ఫిర్యాదు ను వెనక్కి తీసుకోవాలని పార్టీ నేతలు ఒత్తిడి తీసుకోస్తున్నట్లు సమాచారం . అయితే అదిష్ఠానం స్పందించి పార్టీలో నెలకొన్న విబేదాలను ఏ మేరకు సద్దుమనిగేలా చేస్తుందో వేచి చూడాల్సిందే.

## కారెక్కిన బాబు మోహన్ కుమారుడు!



తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఆందోల్ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి బాబు మోహన్ తనయుడు ఉదయ్ బాబు మోహన్ బీఆర్ఎస్‌లో చేరారు. నేడు మంత్రి హరీశ్ రావు సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకొన్నారు. ఉదయ్‌తో పాటు ఆందోల్, జోగిపేట మున్సిపల్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, అందోల్ మండల ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, చౌటకుర్ మండల ప్రెసిడెంట్ శేఖర్, ఇతర బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి హరీశ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023లో ఉదయ్ బాబు మోహన్ ఆందోల్ నుంచి బీజేపీ టికెట్ ఆశించారు. సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ కూడా తన కొడుక్కే టికెట్ ఇవ్వాలని హైకమాండ్‌ను అభ్యర్థించారు. కానీ అధిష్ఠానం అందుకు ససేమిరా అంది. చివరికి బాబు మోహన్‌కే బీజేపీ అధిష్ఠానం టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఉదయ్.. బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. నేడు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.2014లో బీఆర్ఎస్ పార్టీలో సినీ నటుడు బాబు మోహన్ చేరారు. ఆ ఎన్నికల్లో ఆందోల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2018లో ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. దీంతో బీజేపీలోకి వెళ్లిన బాబు మోహన్.. ఆ పార్టీ నుంచి బరిలోకి దిగి ఓడిపోయారు. మళ్లి బీజేపీ అధిష్ఠానం ఈసారి ఆయనకే టికెట్ ఇచ్చింది.

## జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**అలియాబాద్ ఎన్నికల ప్రచారంలో**
**పాల్గొన్న శాలిని మహేందర్ రెడ్డి**
**మల్లారెడ్డిని బారీ మెజార్టీతో**
**గెలిపించాలని ప్రచారం**

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి ; శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో చామకూర శాలిని మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శాలిని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నది కావున ప్రజలు కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో చామకూర మల్లారెడ్డి ని అసెంబ్లీకి పంపాలని సూచించారు. కేసీఆర్ ను హైట్రిక్ ముఖ్యమంత్రి చేయాలని కారు గుర్తుపై ఓటు వేసి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని మహిళలకు వివరించడం జరిగింది. వారందరూ కూడా సానుకూలంగా స్పందించి మళ్లీ కారు గుర్తుపై ఓటు వేసి చామకూర మల్లారెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలిని మహేందర్ రెడ్డి, జడ్పిటిసి అనిత లాలయ్య, ఎంపీపీ ఏళ్లు భాయ్, స్థానిక సర్పంచ్ గురుక కుమార్ యాదవ్, ఎంపీటీసీ శ్రీను, ఎంపీటీసీ కోడూరి అశోక్, మజీద్ పూర్ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉద్యమకారులు, మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలీలో బీజేపీ ఇంటింటి ప్రచారం





తెలంగాణవీణ, మల్కాజిగిరి; మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి రామచంద్రారావు విజయం తథ్యమని మౌలాలీ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ దీమా వ్యక్తం చేశారు. ఆదివారం డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ బీజేపీని గెలిపించాలని అభ్యర్థిస్తూ గడపగడపకు ప్రచారం చేపట్టారు. మౌలాలి గాంధీ నగర్ లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని బారీ మెజార్టీలో గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ దంపతులు సునీత చంద్రశేఖర్ యాదవ్ బస్తీల్లో పర్యటించారు. కమలం పువ్వులో లక్ష్మీదేవి కూర్చుంటుందని కమలం పువ్వుకు ఓటేస్తే లక్ష్మీదేవిని ఆహ్వానించినట్టేనని తెలియజేస్తూ, లక్ష్మీదేవి ప్రతిమతో ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ప్రదాన నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని అభ్యర్థించారు.

# మల్కాజిగిరిలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**మర్రి రాజశేఖర్ రెడ్డి**

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరి ప్రజలు బిఆర్ఎస్ పార్టీనే గెలిపించనున్నారని మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి చౌరస్తాలో ఆదివారం బిజెపికి చెందిన చిన్న యాదవ్,టిడిపికి చెందిన బత్తిని నరసింహ గౌడ్ లు వారి అనుచరులతో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తలసాని సాయి యాదవ్,మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు చూస్తున్నారని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. పార్టీని నమ్మి పార్టీలో చేరేవారికి సముచిత స్థానాలు ఉంటాయని చెప్పారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో,మల్కాజిగిరిలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అప్పుడే మరోసారి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మూడోసారి ముఖ్యమంత్రిగా ఉంటారని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. చేరికల సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్,పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఇంచార్జ్ జితేందర్ రెడ్డి,కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,నాయకులు రాము యాదవ్,ఖలీల్, వెంకన్న, వీరేశం యాదవ్ మురళీధర్,జీకే హనుమంత రావు,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.





## దుమ్ము దులిపేసిన
# బిగ్ బాస్ బ్యూటీ

తనదైన ఫ్యాషన్ సెన్స్ .. పవర్ ప్యాక్డ్స్ పెర్ఫామెన్సెస్‌తో ప్రియా చౌదరి పాపులరైంది. హిందీ బిగ్ బాస్ వేదికగా ఎంతో మంది ప్రతిభావంతులు బాలీవుడ్ లో ప్రవేశించారు. నటనా రంగంలో ఎదిగారు. ఇప్పుడు అదే కేటగిరీలో మరో భామ వేవ్స్ క్రియేట్ చేయబోతోంది. ఈ భామ పేరు ప్రియాంక చౌదరి. ఈ అందగత్తె ప్రతిభ లుక్స్ కి బిగ్ బాస్ ఇంటిలో బోలెడంత ఫా లోయింగ్ ఏర్పడింది. ప్రియాంక చౌదరి బిగ్ బాస్ ట్రోఫీని గెలుచుకోకపోవ చ్చు.. కానీ కచ్చితంగా దేశం హృదయాన్ని గెలుచుకోగలిగింది. తనదైన ఫ్యాషన్ సెన్స్ .. పవర్ ప్యాక్డ్స్ పెర్ఫామెన్సెస్‌తో ప్రియా చౌదరి పాపులరైంది. Advertisement Also Read – మూవీ డేట్‌లో కెమెరాకి చిక్కిన జంట ప్రియాంక ఇటీవల బోల్డ్ ఫోటోషూట్ కి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు అంతర్జాలంలో అగ్గి రాజేసాయి. నెటిజనులు తమ ప్రశాంతతను కోల్పోయారు. ప్రియా అభిమానులు సోషల్ మీడియా అనుచరులు మాత్రమే కాదు.. పరిశ్రమ ప్రజలు కూడా ఈ ఫోటోలపై ఫైర్ ఈమోజీలతో విరుచుకుపడుతున్నారు. అంతగా ప్రియా హాట్ లుక్ నెటిజనులకు కనెక్టయింది. ప్రియాంక బోయ్ ఫ్రెండ్, `ఉడారియన్` సహనటుడు అంకిత్ గుప్తా ఈ ఫోటోలపై ఘాటైన వ్యాఖ్యను జోడించారు. ``హాట్‌నెస్ మచా రాఖీ హై తుమ్నే (ఫైర్ ఎమోజీలు)`` అని రాశారు. చౌదరి గాళ్ BB సహ-కంటెస్టెంట్ టీనా దత్తా ఇలా రాశారు, ``లాగ్ గాయీ మెయిన్ బాతా రహీ హున్ ఆగ్ లాగ్ గయీ మేరే ఇన్‌స్టా పే`` అని వ్యాఖ్యానించగా, దల్జీత్ కౌర్ ఇలా రాశారు. ``క్లాస్ వేరు! అద్భుతమైన ఫోటోలు`` అని వ్యాఖ్యానించారు. ప్రియాంక ఫోటోలపై పలువురు సెలబ్రెటీలు తమ వ్యాఖ్యలను జోడించి ఫైర్ ఈమోజీలను షేర్ చేసారు. ``మీ నుండి ఇది ఊహించలేదు`` అని ఒక నెటిజన్ రాశారు. షెహనాజ్ గిల్‌ను అనుసరించవద్దని కొందరు ప్రియాంక చౌదరిని కోరగా, అలాంటి దుస్తులు ధరించవద్దని చాలా మంది సలహా ఇచ్చారు. అంకిత్ పెళ్లికి తెరలేపిన ప్రియాంక అంకిత్ గుప్తా ఇప్పుడు పెళ్లికి సిద్ధంగా ఉన్నాడని ఒక ఇంటర్వ్యూలో తెలియగానే, ప్రియాంక ఇలా చెప్పింది, ``ఓహ్, యే ఇంటర్వ్యూ మైనే క్యు న్హీ దేఖా? ఎందుకంటే అతడు వివాహానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తి.




## మంగళవారం.. ఆ సినిమాకు
# కనెక్షన్? సస్పెన్స్

అండ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆద్యంతం కట్టిపడేసే గ్రిప్పింగ్ కథనంతో మంగళవారం మూవీ ప్రేక్షకులని ఎంటర్టైన్ చేస్తోంది. అజయ్ భూపతి దర్శకత్వంలో పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్ లో ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిత్రం మంగళవారం. ఈ మూవీ శుక్రవారం థియేటర్స్ లోకి వచ్చి పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. సస్పెన్స్ అండ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆద్యంతం కట్టిపడేసే గ్రిప్పింగ్ కథనంతో మంగళవారం మూవీ ప్రేక్షకులని ఎంటర్టైన్ చేస్తోంది. దీంతో ఈ మూవీకి మెల్లగా ఆడియన్స్ పెరుగుతున్నారు. థియేటర్స్ కూడా ఫుల్ అవుతున్నాయి. Advertisement ఆర్ఎక్స్ 100 తర్వాత పాయల్ రాజ్ పుత్ కి అజయ్ భూపతి మరో సూపర్ హిట్ మంగళవారం సినిమాతో ఇచ్చాడనే టాక్ వినిపిస్తోంది. పాయల్ నటన కూడా ఈ సినిమాలో హైలైట్ నిలుస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ సక్సెస్ మీట్ జరిగింది. ఇందులో దిల్ రాజు మంగళవారం సినిమాని సీనియర్ వంశీ అన్వేషణతో పోల్చడం విశేషం. Also Read – మూవీ డేట్‌లో కెమెరాకి చిక్కిన జంట తెలుగులో బెస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అంటే అన్వేషణ గుర్తుకొస్తుంది అని దిల్ రాజు చెప్పుకొచ్చారు. ఈ సినిమాని అజయ్ భూపతి గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో తెరకెక్కించారరని కొనియాడారు. అన్వేషణ సినిమాలో కూడా అడవిలో జరిగే హత్యలు ఎవరు చేస్తున్నారు అనే విషయాన్ని క్లైమాక్స్ వరకు ఎవ్వరూ గ్రహించలేరు. అందులో మంచివాళ్ళుగా కనిపించే శరత్ బాబు, రాళ్ళపల్లి హంతకులుగా గుర్తిస్తారు. మంగళవారం సినిమాలో కూడా అదే తరహాలో ఎవ్వరూ ఎక్స్ పెక్ట్ చేయని విధంగా ఈ కథని అజయ్ భూపతి నడిపించాడు. అక్రమ సంబంధాలు పెట్టుకున్న వారిని హత్యలు ఎవరు చేస్తున్నారు అనేది సస్పెన్స్ గా నడిపించాడు. ఘోస్ట్ గా మారిన పాయల్ వారిని చంపుతుందనే విధంగా కథని నడిపించాడు. అలాగే గ్రామంలో ఉన్నవారే హత్యలు చేస్తున్నారనే డౌట్ క్రియేట్ చేశాడు Also Read – స్టైలిష్ డిజైన్ లో సాగరకన్యలా! ఫైనల్ గా ఎవ్వరూ ఊహించని విధంగా ట్విస్ట్ లతో కథని మలుపు తిప్పారు. ఎక్స్ పెక్ట్ చేయని వారిని హంతకుడుగా చూపించి ఆశ్చర్యపరిచాడు. చివరి 30 నిమిషాలు అయితే వరుసగా రివీల్ అవుతున్న ట్విస్ట్ లతో ఆడియన్స్ ని థ్రిల్ చేశారు. దీంతో మంగళవారం సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్ లోనే తన ఫేవరేట్ డైరెక్టర్ వంశీ అన్వేషణ చాయలు మూవీలో ఉంటాయని చెప్పారు. అలాగే కొన్ని సన్నివేశాలు అజయ్ భూపతి డిజైన్ చేశారు కూడా కాని కథ, కథనం విషయంలో అజయ్ తన స్టైల్ లో సరికొత్తగా ట్రెండ్ కి కనెక్ట్ అయ్యే ఎలిమెంట్ తీసుకోవడం విశేషం.

# జుగుప్సాకరమైన మనిషి అతడు

కార్తీక్ సుబ్బరాజ్ ఈ అసభ్యకర వ్యాఖ్యలపై త్రిష స్పందిస్తూ, భవిష్యత్తులో మన్సూర్‌తో కలిసి పని చేయనని ప్రతిజ్ఞ చేయగా, లియో దర్శకుడు లోకేష్ కనగరాజ్ అతడి చర్యను తీవ్రంగా తప్పు పట్టాడు. By: Tupaki Desk | 19 Nov 2023 7:34 PM దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ త్రిషపై చేసిన వ్యాఖ్యలపై మన్సూర్ అలీ ఖాన్‌పై మండిపడ్డారు. లియోలో త్రిషతో బెడ్ రూమ్ సన్నివేశంలో నటించే అవకాశం కల్పించలేదని మన్సూర్ తన హార్ట్‌బ్రేక్‌ను వ్యక్తం చేసాడు. త్రిషతో రేప్ సీన్ ఉంటుందని ఆశపడ్డట్టు వ్యాఖ్యానించాడు. రేప్ గురించి అతడు జోక్ చేశాడు. ఈ అసభ్యకర వ్యాఖ్యలపై త్రిష స్పందిస్తూ, భవిష్యత్తులో మన్సూర్‌తో కలిసి పని చేయనని ప్రతిజ్ఞ చేయగా, లియో దర్శకుడు లోకేష్ కనగరాజ్ అతడి చర్యను తీవ్రంగా తప్పు పట్టాడు. చాలా మంది సెలబ్రిటీలు మన్సూర్ అలీఖాన్ వ్యాఖ్యలను తప్పుపడుతూ ఫైర్ అయ్యారు. ఇప్పుడు దర్శకరచయిత కార్తీక్ సుబ్బరాజ్ కూడా మన్సూర్ అలీఖాన్‌ని దూషించాడు. జిగర్తాండ డబుల్‌ఎక్స్ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మన్సూర్ అసహ్యకరమైన వ్యక్తి అని అన్నారు. Advertisement Also Read – మూవీ డేట్‌లో కెమెరాకి చిక్కిన జంట ఈ ఘటనకు సంబంధించి త్రిష చేసిన ప్రకటనను దర్శకుడు రీపోస్ట్ చేసి తన స్పందనను షేర్ చేసారు. జుగుప్సాకరమైన మనిషి అతడు...సిగ్గుపడుతున్నాడు మన్సూర్ అలీఖాన్! అని కార్తీక్ సుబ్బరాజ్ వ్యాఖ్యానించారు. ఖుష్బు సుందర్ ఎలా స్పందించింది? నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బు సుందర్ కూడా మన్సూర్ అలీఖాన అసభ్య వ్యాఖ్యలను ఖండించారు. X లో ఖుష్బూ వ్యాఖ్యానిస్తూ..``కొంతమంది పురుషులు స్త్రీని అవమానించడం లేదా ఆమె గురించి అత్యంత అగౌరవంగా మాట్లాడటం తమ జన్మ హక్కు అని అనుకుంటారు. #మన్సూర్ అలీఖాన్ ఇటీవలి వీడియో అటువంటి ఉదాహరణ. ఆయన ప్రసంగాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. వారి ``చుమ్మా కామెడీకి సొన్నెన్`` వైఖరి విస్మరించబడుతుందని వారు భావిస్తున్నారు. లేదు..అలా జరగదు. అతడు తన ప్రసంగంలో పేర్కొన్న ప్రతి మహిళా నటికీ తన డర్టీ, మిసోజినిస్ట్, నీచమైన మనస్తత్వాన్ని ప్రదర్శించినందుకు సాధారణంగా మహిళలకు క్షమాపణలు చెప్పాలి. నేటి మహిళలు తమ గౌరవం కాపాడుకోవడం కోసం పోరాడేంత బలంగా ఉన్నారు`` అని వ్యాఖ్యానించారు.



## టైగర్ 3 పరాజయంలో
# నగ్నసత్యం



చివరికి సల్మాన్ టైగర్ 3 ఆశించిన విజయం అందుకోలేదు. కలెక్షన్లలో చిత్ర పరిశ్రమను, అభిమానులను ఆశ్చర్యపరిచింది యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో 'టైగర్ 3' బాక్సాఫీస్ ఫలితం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. కింగ్ ఖాన్ బ్యాక్-టు-బ్యాక్ వెయ్యి కోట్ల గ్రాసర్స్ తో సంచలనాలు సృష్టిస్తే, అతడికి ధీటుగా సల్మాన్ భాయ్ కూడా బాక్సాఫీస్ ని ఢీకొంటాడని భావించారు. SRK కి గట్టి పోటీని ఇచ్చే ఇతర స్టార్ ఎవరైనా ఉన్నట్లయితే అది సల్మాన్ ఖాన్ అని భావించారు. దానికి తగ్గట్టే టైగర్ 3కి అవసరమైన అన్న హంగులు ఉన్నాయి. భారీ బడ్జెట్, అతిపెద్ద నిర్మాణ సంస్థ, హైప్ ఉన్న గూఢచారి విశ్వం, అద్భుత తారాగణం, పండుగ సీజన్ విడుదల ఇవన్నీ టైగర్ 3ని పెద్ద విజయం వైపు నడిపిస్తాయని భావించారు. షారుఖ్ ఖాన్ -హృతిక్ రోషన్ అతిధి పాత్రలు మరింత అదనపు బూస్ట్ ని ఇస్తాయని కూడా అనుకున్నారు. కానీ టైగర్ 3 మంచి ప్రారంభం .. మంచి రెండవ రోజు తర్వాత అనూహ్యంగా కలెక్షన్స్ పడిపోయాయని ట్రేడ్ చెప్పింది. టైగర్ 3 ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద కొన ఊపిరితో ఉందన్న టాక్ వినిపిస్తోంది.

## చీరందంలో సొగసు
# చూడతరమా!



జైపూర్ బ్యూటీ ఆకాంక్ష సింగ్ సుపరిచితమే. 'మళ్లీరావే' సినిమాతో పరిచయమైన అమ్మడు తొలి సినిమాతోనే మెప్పించింది జైపూర్ బ్యూటీ ఆకాంక్ష సింగ్ సుపరిచితమే. 'మళ్లీరావే' సినిమాతో పరిచయమైన అమ్మడు తొలి సినిమాతోనే మెప్పించింది. నేచురల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఆకాంక్ష సినిమాకి అదనపు అస్సెట్ గా నిలిచింది. ఆ ప్రతిభతోనే కింగ్ నాగార్జున తో 'దేవదాస్' లోనూ తెరను పంచుకుంది. కానీ టాలీవుడ్ సొగసరి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. హీరోయిన్ గా రాణిస్తుంది అన్న అంచనాలు తప్పాయి. Advertisement దీంతో బాలీవుడ్ సినిమాలపై ఫోకస్ పెట్టింది. అక్కడా నాలుగైదు సినిమాలు చేసింది. చివరిగా 'రన్ వే 34' లో నటించింది. కానీ ఆ సినిమా ఫలితంలో మరో అవకాశానికి ఛాన్స్ ఇవ్వలేదు. గతేడాది నుంచి బ్యూటీ ఖాళీగానే ఉంటుంది. అవకాశాల కోసం సీరియస్ ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. కోలీవుడ్ లో నూ మెరిసింది. అక్కడా అదే పరిస్థితి. నవతరం నాయికల పోటీని తట్టుకుని ఆకాంక్ష మార్కెట్ లో నిలబడ లేకపోతుంది. Also Read – మూవీ డేట్‌లో కెమెరాకి చిక్కిన జంట ఆకాంక్ష సోషల్ మీడియాలో మరీ అంత యాక్టివ్ కాదు. కానీ నెట్టింటకి ఎక్కిందంటే అందాల దాడి మాత్రం తప్పదు. అందం..చందాలతో యువతని కవ్వించడంలో ముందుంటుంది. డిజైనర్ దుస్తుల్లో ..చిట్టి పొట్టి నిక్కర్లలో ఆకర్షిస్తుంది. అల్ట్రామోడ్రన్ బ్యూటీగా ఫోకస్ అవుతుంది. తాజాగా అమ్మడు ట్రెడీషనల్ గాళ్ గా మారిపోయింది. చీరందంతో సయ్యాటకు తెర తీసింది. ఇదిగో ఇక్కడిలా సొగసైన చీరందంలో కుర్రాళ్లకు కవ్వించేస్తుంది. Also Read – స్టైలిష్ డిజైన్ లో సాగరకన్యలా! మ్యాచింగ్ షోల్డర్ లెస్ రవిక ధరించి సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. అమ్మడి అలంకరణ చూపరులను ఆకట్టుకుంటుంది. సారీపై ఎంపిక చేసుకున్న యాక్సరీస్ బ్యూటీని మరింత అందంగా మలిచాయి. వివిధ భంగిమల్లో ఆకాంక్ష భంగిమలు యువతలో హాట్ టాపిక్ గా మారాయి. స్టెప్స్ పై వయ్యారంగా కూర్చుని...ధారళంగా నడుం అందాల్ని ఆరబోసిన వైనం ఆకాంక్షలో సంథింగ్ ని పరిచయం చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతుంది. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. జెబ్బల గౌనులో సీతాకక చిలుక! చరమాంకానికి చేరువలో ఉన్నా? ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుందంటే? కారణం బ్యూటీలో ఆ అదనపు క్వాలిటీ అన్నది గుర్తించాల్సిన అంశం. గ్లామర్..ట్యాలెంట్.. హాట్ నెస్ ఇవన్నీ ఒకే ఒరలో ఇమిడితే అదే మిల్కీబ్యూటీ తమన్నా. ఫ్యాషన్స్ పరంగా తమన్నా ఎంపికలు అన్నివేళలా యువతరంలో హాట్ టాపిక్. ఎలాంటి సెలక్షన్ అయినా అమ్మడు వన్నె తేగల అందం సొంతం. చరమాంకానికి చేరువలో ఉన్నా? ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుందంటే? కారణం బ్యూటీలో ఆ అదనపు క్వాలిటీ అన్నది గుర్తించాల్సిన అంశం. Advertisement ఇప్పటికీ హీరోయిన్ గా ఛాన్సులు అందుకుంటూ...సహాయ పాత్రల్లో సైతం మెప్పించే ప్రతయ్నం వంటివి తమన్నా క్రెడ్ బిలిటీని మరింత మెరుగు పరుస్తున్నాయి. తాజాగా అమ్మడు ది గ్లోబల్ స్పా కవర్ పేజీ కోసం ఇచ్చిన మిల్కీ భంగిమలు ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ జెబ్బల గౌనులో తమన్నా తళకులీనిన వైనం ఆకర్షిస్తుం ది. సీతాకోక చిలుక రెక్కలు విప్పి గాల్లోకి ఎగిరితే ఎంత అందంగా ఉంటుందో? అదే మాదిరి తమన్నా బోట్ పై అలా విహారం చేస్తూ అంతే ఆకర్షిస్తుంది. Also Read – మూవీ డేట్‌లో కెమెరాకి చిక్కిన జంట ఈ ఫోటోని ఉద్దేశించి తమన్నా ఆసక్తికర పోస్ట్ చేసింది. `నేను స్థిరంగా పని చేస్తున్నానని అనుకుంటున్నా. మీ స్వీయ సంరక్షణ కీలకం. నా ఉదయం నా ఆలోచనలతోనే మొదలువుతంది. ఆ డే ఏం చేయాలో దానికి సిద్దంగా ఉంటాను. ఒత్తిడికి లోనుకాకుండా నిర్మాణాత్మకంగా ఈ రోజు ఇలా` అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇక తమన్నా ఇతర భాషల్లో ఫేమస్ అయ్యే ప్రయత్నాల్లో ఉంది. ఇటీవలే మాలీవుడ్ లోకి జంప్ అయింది. ప్రస్తుతం అక్కడో సినిమా చేస్తుంది. అలాగే తమిళ్ లోనూ మిల్కీ చేతిలో రెండు రెండు సినిమాలున్నాయి. ఇక బాలీవుడ్ లో ఓ సినిమా చేస్తుంది. మరోవైపు విజయ్ వర్మతోనూ పీకల్లోతూ ప్రేమలో మునిగి తేలుతోంది. వివాహ బంధంతో ఒకటి కావడానికి అవుతున్నట్లు మీడియా క్కిస్తున్నాయి.



# వరల్డ్ కప్ విజేత ఆస్ట్రేలియా

## టీమిండియాకు తీవ్ర నిరాశ...

**ఫైనల్లో 6 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్**
**ఆసీస్ టార్గెట్ 241 రన్స్...**
**43 ఓవర్లలో ఛేదించిన వైనం**
**సెంచరీతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్**
**చక్కని సహకారం అందించిన లబుషేన్**
**ఆసీస్ ఖాతాలో 6వ ప్రపంచకప్**



భారత గడ్డపై జరిగిన వరల్డ్ కప్ ను పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు ఎగరేసుకెళ్లింది. అలా ఇలా కాదు... టోర్నీలో తొలి రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయి, ఆ తర్వాత వరుస విజయాలు సాధించి, అఫ్ఘన్ వంటి జట్టుపై అద్భుత రీతిలో పోరాడి, సెమీస్ లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి ఫైనల్ చేరిన ఆసీస్ జట్టు... ఫైనల్లో ఆతిథ్య టీమిండియాను ఓడించి సగర్వంగా వరల్డ్ కప్ ను ఒడిసి పట్టింది.

ఇవాళ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కంగారూలు ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచి 6 వికెట్లతో తేడాతో ఘనవిజయం సాధించారు. తొలుత టీమిండియాను 240 పరుగులకు పరిమితం చేసిన ఆస్ట్రేలియన్లు... 241 పరుగుల లక్ష్యాన్ని 43 ఓవర్లలో 4 వికెట్లకు ఛేదించారు. తద్వారా రికార్డు స్థాయిలో 6వ ప్రపంచకప్ టైటిల్ ను సాధించారు.



ఆసీస్ విజయంలో బౌలర్లు, ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రధాన పాత్ర పోషించారు. బౌలర్లు స్టార్క్, హేజెల్ వుడ్ కెప్టెన్ కమిన్స్ విశేషంగా రాణించి టీమిండియాను 240 పరుగులకు ఆలౌట్ చేయగా... 241 పరుగుల లక్ష్యఛేదనలో ట్రావిస్ హెడ్ చిరస్మరణీయ సెంచరీతో అదరగొట్టాడు. హెడ్ కు లబుషేన్ తోడవడంతో ఆ భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు టీమిండియా విఫలయత్నాలు చేసింది. కానీ కొరకరానికొయ్యల్లా మారిన ఈ ఇద్దరు బ్యాటర్లు ఆతిథ్య జట్టుకు విజయాన్ని దూరం చేశారు. హెడ్ 137 పరుగులు చేయగా, లబుషేన్ 58 పరుగులతోనూ అజేయంగా నిలిచారు. హెడ్ 120 బంతులాడి 15 ఫోర్లు, 4 సిక్సులు కొట్టాడు. టీమిండియా బౌలర్లలో బుమ్రా 2, షమీ 1, సిరాజ్ 1 వికెట్ తీశారు. 2003 వరల్డ్ కప్ ఫైనల్లో ఎదురైన పరాభవానికి టీమిండియా నేడు ప్రతీకారం తీర్చుకుంటుందని అందరూ భావిస్తే... ఆస్ట్రేలియా జట్టు తాను అంచనాలకు అందే జట్టును కాదంటూ వరల్డ్ కప్-2023 విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గతంలో 1987, 1999, 2003, 2015లోనూ వన్డే వరల్డ్ కప్ టైటిళ్లు నెగ్గింది.

### చూపులతోనే యుద్ధం చేసిన
## కోహ్లీ, లబుషేన్...

**వరల్డ్ కప్ ఫైనల్లో ఆసక్తికర దృశ్యం**
**లబుషేన్ వైపు కోర చూపులు చూసిన కోహ్లీ**
**ఏమాత్రం తగ్గకుండా తీక్షణంగా చూసిన లబుషేన్**
**వీడియో వైరల్**




టీమిండియా బ్యాటింగ్ స్టార్ విరాట్ కోహ్లీ మైదానంలో ఎంత దూకుడుగా ఉంటాడో తెలిసిందే. ఆస్ట్రేలియా జట్టులో మార్నస్ లబుషేన్ కూడా అలాంటివాడే. సై అంటే సై అంటాడు. తాజాగా, వరల్డ్ కప్ ఫైనల్లో ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఆస్ట్రేలియా లక్ష్యఛేదనలో 9వ ఓవర్ అనంతరం కోహ్లీ, లబుషేన్ చూపులతోనే యుద్ధం చేసినంత పనిచేశారు. అప్పటికి లబుషేన్ ఇంకా పరుగుల ఖాతా తెరవలేదు. ఫీల్డింగ్ మారే సమయంలో కోహ్లీ... లబుషేన్ వైపు కోర చూపులు చూస్తూ వెళుతుండగా, లబుషేన్ కూడా ఎక్కడా తగ్గకుండా కోహ్లీ వైపు తీక్షణంగా చూస్తూ క్రీజు వైపు అడుగులు వేశాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

### కప్ గెలిచిన ఆస్ట్రేలియాకు
## ప్రైజ్ మనీ ఎంతో తెలుసా...!

**విజేతగా అవతరించిన ఆస్ట్రేలియా**
**ఆసీస్ జట్టుకు రూ.33.31 కోట్ల నగదు బహుమతి**
**రన్నరప్ టీమిండియాకు రూ.16.65 కోట్లు**

**భారత్ లో ముగిసిన వన్డే వరల్డ్ కప్**

అక్టోబరు 5న ప్రారంభమై, ఎన్నో అద్భుతమైన బ్యాటింగ్ విన్యాసాలు, మరెన్నో ఆకట్టుకునే బౌలింగ్ ప్రదర్శనలకు వేదికగా నిలిచిన ఐసీసీ వన్డే వరల్డ్ కప్-2023 ముగిసింది. నేడు జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించి, రికార్డు స్థాయిలో 6వ సారి వరల్డ్ కప్ ను గెలిచింది. కాగా, ఈ విజయంతో ఆసీస్ జట్టుకు కళ్లు చెదిరే ప్రైజ్ మనీ లభించింది. విజేతగా నిలిచిన కమిన్స్ సేనకు రూ.33.31 కోట్ల నగదు బహుమతి అందించనున్నారు. రన్నరప్ గా నిలిచిన టీమిండియాకు రూ.16.65 కోట్లు లభించనున్నాయి. సెమీఫైనల్స్ లో ఓటమిపాలైన దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లకు రూ.6.66 కోట్ల చొప్పున ఇవ్వనున్నారు. లీగ్ దశలోనే నిష్క్రమించిన జట్లకు రూ.83 లక్షల చొప్పున ఇవ్వనున్నారు.

### మరో క్రిస్ గేల్ రికార్డును బద్ధలు కొట్టిన

## టీమిండియా కెప్టెన్
# రోహిత్ శర్మ



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ వరల్డ్ కప్‌లో అదరగొట్టాడు. మరో ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌తో అద్భుత ఆరంభాలను అందించాడు. ఇంకా చెప్పాలంటే బౌలర్లపై ఎదురుదాడి చేయడం అంటే ఏంటో ఈ టోర్నీలో చూపించాడు. మొదటి 10 ఓవర్లలో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డారు. ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించాడు. ఈ క్రమంలో వన్డే వరల్డ్ కప్-2023లో రోహిత్ శర్మ మరో రికార్డును సొంతం చేసుకున్నాడు. ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు.

**ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా రోహిత్ రికార్డు**
**ఫైనల్లో 2 సిక్సర్లతో ఆసీస్‌పై మొత్తం 86 సిక్సర్లు బాదిన హిట్‌మ్యాన్**
**ఇంగ్లండ్‌పై 85 సిక్సర్లు కొట్టిన క్రిస్ గేల్ రికార్డు బ్రేక్ చేసిన టీమిండియా కెప్టెన్**

ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై కొట్టిన 2 సిక్సర్లతో ఈ రికార్డు రోహిత్ సొంతమైంది. ఫైనల్ మ్యాచ్‌లో సాధించిన సిక్సర్లతో వన్డే ఫార్మాట్‌లో ఆసీస్‌పై రోహిత్ సిక్సర్ల సంఖ్య 86కు చేరడంతో ఈ రికార్డు బ్రేక్ అయ్యింది. ఇంగ్లండ్‌పై వెస్టిండీస్ దిగ్గజం క్రిస్‌గేల్ మొత్తం 85 సిక్సర్లు కొట్టగా దానిని హిట్‌మ్యాన్ అధిగమించాడు. ఇక ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్, క్రిస్ గేల్ తర్వాతి మూడో స్థానంలో పాక్ మాజీ ఆటగాడు షాహిద్ అఫ్రిదీ ఉన్నాడు. ఈ డాషింగ్ బ్యాట్స్‌మన్ శ్రీలంకపై 63 సిక్సర్లు బాదాడు. ఇక పాకిస్థాన్‌పై 53 సిక్సర్లు కొట్టిన శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య నాలుగవ స్థానంలో ఉన్నాడు. కాగా ఈ టోర్నీలో క్రిస్ గేల్ పేరిట ఉన్న మరో రికార్డును కూడా రోహిత్ శర్మ ఇదివరకే బద్దలు కొట్టాడు. వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా క్రిస్ గేల్ రికార్డును రోహిత్ బద్దలుకొట్టిన విషయం తెలిసిందే. ప్రపంచ కప్‌లో మరో రికార్డు బద్దలు కొట్టిన రోహిత్ శర్మ



### ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా నిలిచిన రోహిత్

ఫైనల్ మ్యాచ్‌లో ఆసీస్‌పై 47 పరుగులు చేయడంతో రికార్డు బద్దలు
2019 వరల్డ్ కప్‌లో కేన్ విలియమ్సన్ రికార్డు...
అధిగమించిన టీమిండియా కెప్టెన్

వన్డే వరల్డ్ కప్-2023 ఫైనల్ మ్యాచ్‌లో అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మో మరో రికార్డును నెలకొల్పాడు. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా రోహిత్ శర్మ అవతరించాడు. ఫైనల్ మ్యాచ్‌లో 47 పరుగులు చేసి ఔటవ్వడంతో ఈ వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ మొత్తం పరుగులు 578కి పెరిగాయి. దీంతో 2019 వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (578)ను హిట్‌మ్యాన్ అధిగమించాడు. ఆస్ట్రేలియాపై రోహిత్ 29వ పరుగు పూర్తి చేశాక ఈ రికార్డును బ్రేక్ చేశాడు.

మరోవైపు ప్రపంచ కప్‌లలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ 4వ స్థానంలో నిలిచాడు. మొత్తం 28 వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 1,575 పరుగులు చేశాడు. రోహిత్ కంటే ముందు సచిన్ టెండూల్కర్ (2,278), కోహ్లీ(1,752), పాంటింగ్(1,743) ముందు ఉన్నారు. అంతేకాదు, 2023 ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ మరో రికార్డును నెలకొల్పాడు. ఒక ప్రపంచకప్ ఎడిషన్‌లో మొదటి 10 ఓవర్లలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ రికార్డు నెలకొల్పాడు. ఫైనల్ మ్యాచ్‌లో 47 పరుగులతో కలుపుకుని మొత్తం 401 పరుగులు చేశాడు. అంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు మెక్‌కల్లం పేరిట ఉంది. అతడి రికార్డు 308 పరుగులు కాగా ఈ రికార్డును రోహిత్ అధిగమించాడు.



# బీఆర్ఎస్ పాలనలో అన్ని బంధులు రాబంధుల పాలు



వి. ఎస్. బోస్



తెలంగాణవీణ, కాప్రా: బీఆర్ఎస్ పాలనలో అన్ని రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ,రెండు పడకల ఇళ్ళు తదితర పథకాలన్నీ రాబంధుల పాలు అయిందని,సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ కు పట్టం కడుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు.మల్లాపూర్ డివిజన్ లోని నెహ్రూ నగర్, అశోక్ నగర్, మర్రిగూడ కాలనీలలో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల నిధులతో కేసీఆర్ ఖజానా నిండిందని,సంక్షేమ పథకాలు ప్రజలకోసం తెచ్చినవి కావని వారు,ఆరోపించారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ,అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చింవేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం లోపభూయిష్టంగా మారాయని, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో కేటాయింపులు జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు జవాబుదారీతనంగా లేదని, రాష్ట్ర ప్రజలకు ప్రజా సమస్యల పరిస్కార వేదిక ప్రజా దర్బార్ లాంటి కార్యక్రమాలను రద్దు చేసిందని అన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయం నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు.సీపీఐ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి విజయంలో తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టంచేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ,, సీపీఐ నియోజకవర్గ నేతలు ఎల్లయ్య, భిక్షపతి,నర్సింగ్ రావు, కృపాకర్, గిరి బాబు,నర హరి, బాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం





తెలంగాణ వీణ , ఉప్పల్ : ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్లో స్వాగత్ కన్వెన్షన్ లో ఉప్పల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ చైర్మన్ బదురుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మాత్యులు మహమూద్ అలీ , ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , మసీఉల్ల ఖాన్ వాక్ బోర్డ్ చైర్మన్ హాజరైయ్యారు . ఈ ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో హోమ్ శాఖమాత్యులు మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ కి పెద్దపీట వేసిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ముస్లిం మైనార్టీ ని గౌరవించి అత్యధిక సంక్షేమ పథకాలు ప్రకటించిన రాష్ట్రం ఏదైనా ఉంది అంటే ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని ఆయన తెలియజేశారు 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ముస్లిం మైనార్టీలు చాలా సంతోషంగా ఉన్నారని మరి ముఖ్యంగా షాదీ ముబారక్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అలాగే బస్తి దవాఖానాలు ఈ ఎన్నికల మేనిఫెస్టోలో 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు సౌభాగ్య లక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయల భృతిని ప్రకటించడం జరిగింది. కావున ముస్లిం కుటుంబ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు లక్ష్మారెడ్డి ని బలపరిచి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ రషీద్ ( అఫ్రూ), షకీల్ రఫీక్ నసీర్ ఇమ్రోజ్ అమీర్ మరియు ముస్లిం మైనార్టీ సోదరులు, ఉద్యమకారులు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లో హాట్రీక్ సాధిస్తాం- పద్మారావుగౌడ్

తెలంగాణవీణ, సికంద్రాబాద్ ; సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, హాట్రీక్ సాధిస్తామని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అడ్డగుట్ట, లాలాగూడ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలు, బస్తీలనే తేడాలు లేకుండా అన్ని ప్రాంతాలను సరిసమనగా అభివృద్ధి చేశామన్నారు. అడ్డగుట్ట డివిజన్ పరిధిలో ని లాలాగూడ, కట్టెలమండి ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ తో కలసి పాదయాత్ర నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, సికింద్రాబాద్ ను అభివృద్ధిలో నడుపుతున్నామన్నారు. 10 సంవత్సరాల కాలంలో తాము చేపట్టని పనులు లేవని, అన్ని మౌలిక వసతుల పై దృష్టి పెట్టమని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్ ను అగ్ర భాగంలో నిలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో స్థానికులు పద్మారావు కు స్వాగతం పలికారు. భారాస సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.





## విజయసాయిపై రామ్మోహన్ నాయుడు ఆగ్రహం



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : వైసీపీలో విజయసాయిరెడ్డి స్థానం కనుమరుగవుతోందని, దాన్ని భర్తీ చేసుకునేందుకు ఇష్టారీతిన నోరు పారేసుకుంటున్నారని టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి దోచుకున్న అక్రమ సొమ్ములో నీ పాత్ర ఏంటో అందరికీ తెలుసు విజయసాయిరెడ్డి అని స్పష్టం చేశారు. విధానపరమైన విమర్శలు చేయడం రాని మీరు, రాజ్యసభ సభ్యులుగా ఉండి వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. "ఉత్తరాంధ్రలో భూ కబ్జాల భాగోతం నుండి ఢిల్లీ లిక్కర్ స్కాం వరకూ నీ వాటా ఎంతో తెలుసు. చంద్రబాబు నాయుడును కలిసేందుకు ఆయన అనుమతి కోసం పిల్లిలా తిరిగిన నువ్వు విమర్శిస్తావా? లోకేశ్, భువనేశ్వరిపై విమర్శలు చేసే అర్హత నీకు లేదు. లోకేశ్, భువనేశ్వరి చేపట్టే సేవా కార్యక్రమాల్లో ఒక్క శాతమైనా నువ్వు చేయగలవా? కార్యకర్తల కుటుంబాలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి లోకేశ్ అయితే, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ విపత్తు ఉన్నా సేవా కార్యక్రమాలు నిర్వహించే మాతృమూర్తి భువనేశ్వరి. విశాఖ నడిబొడ్డునున్న రూ.2 వేల కోట్ల విలువైన దసపల్లా భూముల్ని బినామీలతో దోచుకున్నావు. 108 అంబులెన్సుల కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజల సొమ్ము దిగిమింగావు. కేసుల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, పార్టీని తాకట్టు పెట్టుకున్న మీరా టీడీపీ గురించి మాట్లాడేది? అక్రమాస్తుల కేసులో ఏ1 జగన్ రెడ్డితో పాటు ఏ2గా ఉన్న నువ్వు అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, తప్పుదారి పట్టిస్తూ పదేళ్లుగా బెయిల్ పై ఊగిసలాడే నువ్వా చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించేది! షరతులతో బెయిల్ పై ఉన్న నువ్వు అనేక ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నావు. ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు తంతే ప్రకాశం జిల్లాలో పడ్డావ్. అక్కడి వాసులు తంతే రేపు ఎక్కడ పడతావు తెలీదు. గజదొంగల ముఠాకు మేస్త్రీగా ఉన్న నువ్వు ఏపీలో పుట్టడం ప్రజల దౌర్భాగ్యం. నీ స్థానం, నీ గమ్యం ఎప్పటికైనా కటకటాలే. ఢిల్లీలో కాళ్లు పట్టుకుంటావ్... ఏపీలో డాంభికాలు పలుకుతావ్... ఇదీ నీ చరిత్ర! ప్రజలు ఇచ్చిన గౌరవ స్థానాన్ని వారికి మంచిచేయడానికి ఉపయోగించుకో... లేదంటే ప్రజల్లో నీ మనుగడ కష్టం!" అంటూ రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

# బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ కే మా మద్దతు



## ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన..

తెలంగాణవీణ, కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటో వార్డ్ లోని సంచార పురి కాలనీ ఫేజ్ 1, 2. అయ్యప్ప సొసైటీ, రిలయన్స్ లక్సరీ విల్లాస్, వాయునగర్ కాలనీల్లో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సారధ్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం జరిగింది. పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్,బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుక నర్మదా మల్లికార్జున్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి వెళ్ళి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ మ్యానిఫెస్టోను కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రచారాన్ని కాలనీ వాసుల నుండి విశేష స్పందన లభిస్తోదనీ ఓటర్లు బీజేపీవైపే ఉంటామని మద్దతు ప్రకటించారు. కాలనీవాసులకు బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాడని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తాడని చెప్పారు. కార్యక్రమంలో వివిధ కాలనీ అధ్యక్షులు కార్యదర్శులు మోహన్, సెక్రటరీ చంద్రమౌళి, రియానాల్డ్,నరేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యువరాజ్, మురళీధర్ రెడ్డి, రాంచరణ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra, Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written